కర్నూలు | నంద్యాల
వార్త
6 జూన్ 2025 శుక్రవారం పేజీలు 4

## మెగా డిఎస్‌సి నిర్వహణలో లోపాలులేకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో ఈనెల 6వతేదీ నుంచి 30వ తేదీవరకు నిర్వహించే మెగా డిఎస్‌సి నిర్వహణలో లోపాలులేకుండ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిలా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు చాంబరులో మెగా డిఎస్‌పిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఎఎస్‌పి మందజవాలి ఆల్ఫోన్స్, నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్, డిఇఓ జనార్ధనరెడ్డి, ఎపిఎస్‌పి డిసిఎల్ ఎస్‌పి సుధాకర్, తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిఎస్‌సి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఎస్‌సి పరీక్షకు 33,684మంది అభ్యర్థులు హాజరవుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలోని రామక్రిష్ణ డిగ్రీ,



పిజి కళాశాలలు, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల, ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల, ఎస్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండ ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ఐదుగురు డిపార్టుమెంట్ ఆఫీసర్లను నియమించారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144వ సెక్షన్ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాని ఆర్‌డిఓను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో చిన్న సంఘటన జరుగకుండ పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి పరీక్షాకేంద్రాలకు చేరుకునేలా బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్‌కు అంతరాయం లేకుండ చూసుకోవాలని విదుృత్ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్యశిబిరాలను ఏర్పాటుచేయాలని డిఎంఅండ్ హెచ్‌ఓను కలెక్టరు ఆదేశించారు.

## పొల్యుషన్ కంట్రోలు బోర్డు ఆధ్వర్యంలో..
## ప్రపంచపర్యావరణ దినోత్సవం

**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు పొలుష్యన్ కంట్రోలు బోర్డు వారి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ మున్సిపల్ కార్యాలయం నుంచి పద్మావతినగర్‌లోని ఇండోర్‌స్టేడియం వరకు పరిశ్రమలు, ప్రభుత్వశాఖలు, ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి పర్యావరణపై అవగాహన కలిగించేందుకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం ఇండోర్‌స్టేడియం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పురపాలకసంఘ కమీషనర్ , జిల్లాపరిశ్రమలకేంద్రం జనరల్‌మేనేజర్, ఎపి పొల్యుషన్ బోర్డు అసిస్టెంట్ ఇంజనీర్, గనులశాఖ సహాయసంచాలకులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత, ప్రజల పాత్ర, తీసుకోవలసిఇన చర్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెఎస్‌డబ్ల్యుసిమెంట్స్, రామ సిమెంట్స్, ఎస్‌పివై ఆగ్రో కెమికల్స్, ప్రైవేటు ఆసుపత్రులు, తదితర సంస్థలు పాల్గొని ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ పాత్రను పోషించారు.




## మొక్కలు నాటి పర్యావరణాన్ని.. పరిరక్షించుకుందాం..!


**: పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





**కర్నూలు, జూన్ 05, ప్రభాతవార్త :** మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. గురు వారం కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వానమహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా మెక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంబాబు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఏడాది "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పర్యావరణ దినోత్స వాన్ని జరుపుకుంటు న్నామన్నారు. ప్లాస్టిక్ ను మనం మన దినచర్యలో బాగా ఉపయోగిస్తున్నామని, నియంత్రణ లేకుండా ఎక్కువగా ఉపయోగించడం వల్ల మానవ జాతికి, పర్యావరణానికి సమస్యలు ఏర్పడతున్నా యన్నారు ప్లాస్టిక్ ఉపయోగించి పడేసిన తర్వాత అది విచ్ఛిన్నం కాదని, భూమి కింద అలాగే ఉండిపోతుందన్నారు.. దీని వల్ల వర్షం పడినప్పుడు వర్షపు నీరు కింది భూమిలోకి పోదని, తద్వారా గ్రౌండ్ వాటర్ పెరగదన్నారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ ను ఎంత తక్కువగా మనం ఉపయోగిస్తే అంత మంచిదన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, కాలుష్యాన్ని తగ్గించగలు గుతామని, తద్వారా సకాలంలో వర్షాలు పడి రైతులు సుభిక్షంగా ఉంటారన్నారు.. పత్తికొండ ఎంఎల్‌ఏ కే.ఈ.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణం బాగుంటే ఆరోగ్యాలు బాగుంటా యన్నారు.. మన జిల్లాలో పరిశ్రమలు ఉన్నాయని, సంబంధిత పరిశ్రమలకు పొల్యూషన్ కంట్రోల్ స్ట్రిక్ట్ నార్మ్స్ తీసుకొని రావాలన్నారు.. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పిల్లలకు వాటి ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇళ్ల వద్ద చెట్లు పెంచాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పర్యా వరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు నగరవనంలో మొక్కలు నాటారు..అనంతరం చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, డిఎఫ్ఓ శ్యామల, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ రవిశంకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీలా, టూరిజం అధికారి విజయ, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీఎమ్ఐపి పిడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.






## టి.లింగందిన్నెలో.. అగ్నిప్రమాదం

**– రేకులషెడ్డు, పశుగ్రాసం, ఎరువుల బస్తాలు దగ్ధం**



**రుద్రవరం, జూన్ 5, ప్రభాతవార్త :** మండలంలోని టి.లింగందిన్నె గ్రామంలో గురు వారం సంభవించిన అగ్నిప్రమాదంలో రేకుల షెడ్డు, పశుగ్రాసం, ఎరువుల బస్తాలు, బట పైపులు దగ్ధమయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు వెంకటసుబ్బయ్య అనే రైతుకు చెందిన రేకులషెడ్డులో ఉంచిన 250గడ్డి చుట్టలు, 15బస్తాల రసాయనిక ఎరువుల బస్తాలు, బట్టపైపులు అగ్నికి ఆహుతి అయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డిచుట్టలకు నిప్పుపెట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంలో రైతు సుమారు రూ.2లక్షలకు పైగా నష్టపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు స్పందించి సకాలంలో మంటలను ఆర్పివేశారు. అధికారులు చర్యలు తీసుకుని బాధ తుడికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నూతన కార్యవర్గాన్ని అభినందించిన.. టీజీ



**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** ఆలంపూర్ ఆర్యవైశ్య వాసవీ నిత్యాన్నసత్రం నూతన కార్యవర్గ సభ్యులను మాజీ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ గురువారం తన కార్యాలయంలో అభినందించారు. ఆర్యవైశ్య నిత్యాన్నసత్రం నూతన కార్యవర్గ సభ్యులుగా అలంపూర్ నందు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వారు ఆర్యవైశ్య కుల పెద్ద మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌ను ఆయన కార్యాలయం కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు. నూతన అధ్యక్షునిగా చిలుకూరు రమేష్, గౌరవ చైర్మన్‌గా సిద్ద నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా చిలుకూరు నాగరాజు, కోశాధికారిగా ఇల్లూరు వెంకట రామయ్యశెట్టి తదితరులతో పాటు 60 మంది సభ్యులుగా నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరందరిని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించి సత్కరించారు. ఈసందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అలంపూర్ నిత్యాన్నసత్రం సముదాయంలో నూతనంగా కళ్యాణమండపాన్ని నిర్మిస్తామన్నారు. నిత్యాన్నసత్రానికి నిరంతరం కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, నాగేళ్ళ రాజగోపాల్, వాయిగండ్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లను కాపాడుదాం.. భావితరాలకు బాసటగా నిలుద్దాం

**- రాష్ట్రమంత్రి ఎన్‌ఎండి.ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి**



**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

పచ్చనిచెట్లను కాపాడి భావితరాలకు బాసటగా నిలుద్దామని రాష్ట్రన్యాయశాఖ, ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం గురువారం సందర్భంగా నంద్యాలలోని నూనెపల్లె మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో మంత్రి ఎన్‌ఎండి.ఫరూర్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, అటవీఅధికారులుతదితరులు మొక్కలు నాటి పర్యావరణ ప్రాధాన్యత, బావితరాలకు చెట్ల ఆవశ్యకతను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్లాస్టిక్‌వస్తువులను నిషేదిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మానవమనుగడకు ఉపయోగపడే చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. పర్యావరణానికి హానికలిగించే ప్లాస్టిక్‌వస్తువులను నిషేధించాలని పిలుపునిచ్చారు. నీటిని వృధా చేయకూడదని ప్రతి నిటిబొట్టును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వనమహోత్సవం పోస్టర్‌ను విడుదల చేసి ప్లాస్టిక్‌రహిత వాటర్‌బాటిల్స్‌ను పంపిణీచేశారు. నిర్వాహకులు, జిల్లా అధికారులు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులు, ఎన్‌సిసి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్‌తేజ్, డిఇఓ జనార్ధనరెడ్డి, ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ వెంకటదాసు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్, 19వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్‌మున్నా, జిల్లా అధికార యంత్రాంగం, అటవీశాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్, జిల్లాకలెక్టరు జి.రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఎంపిపి ప్రభాకరరెడ్డి, డిఇఓ జనార్ధనరెడ్డి, సామాజిక అడవుల డిఎఫ్‌ఓ నాగమనేశ్వరి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. గతంలో ఆళ్లగడ్డ నుంచి నంద్యాలవరకు, చెరువుకట్టనుంచి మహానందివరకు రోడ్లకు ఇరువైపుల వృక్షాలు ఉండేవని మంత్రి ఫరూక్ గుర్తుచేశారు. నాలుగులైన్ల రహదారి ఏర్పాటులో తొలగించారన్నారు. వాటి స్థానంలో మొక్కలు నాటి మాన్లుగా చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు నాంది పలకాలని సూచించారు. అంతకు ముందు ఫారెస్ట్‌కన్జర్వేటర్ కృష్ణ మూర్తి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మంజునాథ్, ఎంపిపి ప్రభాకరరెడ్డి, డిఇఓ జనార్ధనరెడ్డిలు మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నారాయణ కళాజాతబృందం వారి కళారూపం, గురురాజస్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులనుఅలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులు, పట్టణ స్వయంసహాయక సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టరేట్ , ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆవరణంలో జిల్లా కలెక్టరు జి.రాజకుమారి, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్‌ఓ రాముినాయక్, ఎక్సైజ్‌సూపరింటెంట్ రవికుమార్, తదితరులు పాల్గొని 120 మొక్కలను నాటారు.



## నీళ్లు వదలని వాటర్ సిబ్బంది..!

**: ట్యాంకర్ తో నీళ్లు తెచ్చుకుంటున్న ప్రజలు**
**: ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు..**



**పెద్దకడబూరు జూన్ 5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్న వాటిలో నీరు పుష్పలంగా ఉన్న వాటర్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల నీటి కష్టాలు తప్పడం లేదు వార్డులకు ఇష్టానుసారంగా ఎన్ని రోజులకు అనుకుంటే అన్ని రోజులకు నీళ్ల వదలడం వల్ల ఎప్పుడు ఏ వార్డుకు నీళ్ల వదులుతారో తెలియక ప్రజలు అవస్థలు పడుతున్నారు ఐదవ వార్డు పక్కనే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఉన్న కాలని వాసులకు మాత్రమే ఐదు రోజులు ఎనిమిది రోజులకు ఒకసారి నీళ్ల వదలుతూ వాటర్ సిబ్బంది ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని వారిని నీటి సమస్యపై ప్రశ్నిస్తే స్పందించడం లేదని కాలినవాసులు గురువారం విలేకరుల ముందు వాపోయారు అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు నీరు కావలసినంత ఉన్న వాటిని శుద్ధి చేసి ఓవర్ హెడ్ ట్యాంకులకు ఎక్కించి ప్రజలకు నీటిని సరఫరా చేయడంలో వాటర్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఐదవ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు పనిచేయని వాటర్ సిబ్బందిని తక్షణమే తొలగించి కాలని ప్రజలకు న్యాయం చేయాలన్నారు సరిగా పనిచేయని వాటర్ సిబ్బందిపై సర్పంచ్ గాని పంచాయతీ కార్యదర్శి గాని సంబంధిత కాంట్రాక్టర్ గాని ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు గత వారం రోజుల గా నీళ్ల వదలక పోతే తమ పనులు ఎలా చేసుకోవాలని ఈ విషయమై వాటర్ సిబ్బంది నిలదీస్తే మోటార్ చెడిపోయింది నీళ్ల ఫిల్టర్ కాలేదు కరెంటు లేదు వేరే కాలనీకి వదిలాము ఇలా పొంతనలేని మాటలు చెప్పి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు గత్యంతరం లేని పరిస్థితిలో ట్యాంకర్లతో ఇల్లు తెచ్చుకుంటున్నామని వాపోయారు ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి సరిగా పనిచేయని వాటర్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని కనీసము రెండు రోజులకు ఒకసారి అయినా కాలనీలకు నీళ్ల సరఫరా అయ్యేలా చూడాలని లేకపోతే కాలనీ ప్రజలు మొత్తము ఎంపీడీవో కార్యాన్ని ముట్టడిస్తామని పలువురు హెచ్చరించారు

## కోవిడ్ వైరస్ పై అన్ని విభాగాల హెచ్చోడిలతో సమీక్ష సమావేశం ..



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 5 ప్రభాతవార్త :** ఇంచార్జ్ సూపరిండెంట్ మాట్లాడుతూఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదు ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు...కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కోవిడ్ వైరస్ పై అన్ని విభాగాల హెచ్చోడిలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఆసుపత్రిలోని ఓల్డ్ గైనిక్ విభాగం లో 20 పడకల తో అన్ని సదుపాయాలతో కోవిడ్ వార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఆసుపత్రిలో ఒక్కొక్క డిపార్ట్మెంట్ నుంచి ఒక నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఆసుపత్రి నందు అవసరమైన మందులు మరియు వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం జరిగింది అని అన్నారు. కోవిడ్ కేసుల దృష్ట్యా ఆస్పత్రిలోని వైరస్‌ను ఎదుర్కోవడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఆసుపత్రిలో కోవిడ్ వైరస్ పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పల్మోనాలజీ, అనస్థీషియా, జనరల్ మెడిసిన్, మరియు మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, పీడియాట్రి ఫ్యాకల్టీతో కూడిన ఎక్స్పర్ట్ కమిటీ టీం ను రెడీ చేసి, ఫ్యాకల్టీ వైద్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని కోవిడ్ పరీక్షల కొరకు 99 ఓపి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ప్రజలు ప్రతి ఒక్కరూ మాస్కులు మరియు శానిటైజర్ లను ఉపయోగించవలసిన గా కోరడం జరిగింది. అనంతరం వీలైనంతవరకు ఈ వైరస్ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది.ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఎవరికైనా సింటమ్స్ ఉన్నవారు జ్వరం, దగ్గు జలుబు ఉన్నవారు వైద్యులను కలవడం మంచిదని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి దిళిళిలీవీ, డా.వెంకటేశ్వరరావు, మెడిసిన్ హెచ్ ఓ డి, డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, పీడియాట్రి హెచ్ ఓ డి డా.విజయనంద్ బాబు, మైక్రో బయాలజీ , అనస్థీషియా హెచ్ ఓ డి, డా.విశాల, ప్రొఫెసర్, డా.సుధీర్, పల్మనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్, డా.వేణుగోపాల్ రెడ్డి, , డా.ధమమ్ శ్రీనివాసులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగంజన్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు..

**ప్రతి షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరి : నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**

**కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 5 ప్రభాతవార్త ;** గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇబ్బడిముబ్బడిగా కట్టడాలు ఉన్నాయని, నిర్మాణ విస్తీర్ణం తక్కువగా చూపించి పన్ను చెల్లించడం, పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండటం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 లోపు ప్రక్షాళన చేసి, దాదాపు రూ.15 కోట్ల ఆదాయం నగరపాలకకు సమకూరుస్తా మన్నారు. అదేవిధంగా ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని అదనపు కమిషనర్ హెచ్చరించారు.కార్యక్రమంలో ఆర్ఐలు రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీగా ఉన్న కుడా కుండీలు..!

**– దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్న..కుండీలు**



**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల పట్టణంలో కుడా కుండీలు మొక్కలు లేకుండ దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గొప్పగా నినాదాలు చేసి హంగామా చేయడం తప్ప కుడా ఖాళీకుండీలు అధికారులకు కనబడలేదనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హరితాంధ్రనను చేద్దాం, అదిచేద్దాం, ఇదిచేద్దాం అని ఒకరోజు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ఫోటోలకు ఫోజులిస్తూ మొక్కలు నాటడం జరుగున్న విషయమే. మొక్కలు నాటి వాటిని మాన్లు చేస్తే ఈ కార్యక్రమానికి సార్థకత ఉన్నట్లే. నాటినంత ఉత్సాహంతో నీరు పోయకపోవడంతో సంరక్షణ కరువై ఎండిపోతున్నాయి. నంద్యాల మున్సిపాల్టీలో పద్మావతి ఆర్చ్ నుంచి నూనెపల్లె వరకు మొక్కలు పెంచేందుకు పెద్దకుండీలను ఏర్పాటుచేశారు. వాటిలో మొక్కలైతే ఏర్పాటుచేశారు కాని నీరులేక ఎండిపోవడంతో ఉపయోగం లేకుండ పోయింద. కొన్ని కుండీల్లోని మట్టి అదృశ్యమైంది. ఫుట్‌పాత్‌పై ఉన్న కుండీల్లో మొక్కలు లేకపోవడంతో వ్యాపారులు వాటిలో దుకాణాలకు చెందిన బోర్డులను ఏర్పాటు చేసుకున్నారు. సుమారు 50 నుంచి 60దాకా కుండీలు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు స్పందించి ఖాళీ కుండీల్లో మొక్కలు నాటా లని ప్రజలు సూచిస్తున్నారు. నాయకులు, అధికారులు ఖాళీ కుండీలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



**వెల్దుర్తి, జూన్5, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని నార్లాపురం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపుల ఆయన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణ సమీపంలోని రామళ్లకోట రోడ్డులో మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ. బలరాంగౌడ్, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. మొక్కల పెంపకంతో అవి కార్బన్‌డయ్యాక్సైడ్ ను పీల్చుకొని మనకు ఆక్సిజన్ ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ లక్ష్మన్న, ఇసి ఫృద్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**– మాజీ ఎంపిపి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం..**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని రహదారి వెంట గురువారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపిపి, తెదేపా సీనియర్ నాయకులు యల్.ఇ. జ్ఞానేశ్వర్‌గౌడ్, తెదేపా నాయకులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనం–మనం కార్యక్రమం తెదేపా ప్రభుత్వంలోనే చేపట్టడం జరిగిందన్నారు. గ్రీనరి అంటే ఇష్టపడే ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ లక్ష్మన్న, ఇసి ఫృద్వీరాజ్, ఉపాది సిబ్బంది శ్రీదేవి నాయకులు కిట్టు, సూరి తదితరులు పాల్గొన్నారు.

**– కాంతారెడ్డి మైనింగ్‌లో 100 మొక్కలు నాటారు..**

మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామ సమీపంలోని కాంతారెడ్డి మైనింగ్‌లో మైనింగ్ డిడి రవిచంద ,ఆర్‌విఎస్ ఏడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మైనింగ్ నిర్వాహకులతో కలిసి దాదాపు 100 మొక్కలను నాటారు. కర్నూలు జిల్లాలోని ఇసుకరీచ్‌లు, వివిధ ప్రాంతాల్లోని గనుల వద్ద దాదాపు 1300 మొక్కలు నాటడం జరిగిందని వారు తెలిపారు.

## 26మంది విద్యార్థులకు గ్రంధాలయ సభ్యత్వాలు



**నందికొట్కూరు, జూన్ 5, ప్రభాతవార్త:** సమ్మర్ ఓరింటేషన్ ప్రోగ్రాం శాఖ ఏప్రిల్ 28నుండి ఈ నెల 5తేదీ వరకు 40 రోజులు నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని గ్రంధాలయంలో విద్యార్థులకు మ్యాథ్స్ మరియు ఇంగ్లీష్‌లలో పోటీ పరీక్షలు నిర్వహించారు. అందులో ప్రతిభ చూపిన 26 మంది విజేతలకు దాతల సహాకారంతో లైబ్రెరీ మెంబర్‌షిప్ బహుమతులను గ్రంధాలయం నిర్వహాణాధికారి యం.మురళీధర్, ముఖ్య అతిథి రాజన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం శ్రేయోభిలాసులు, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లతోనే మానవ మనుగడ



**వెలుగోడు, జూన్ 5, ప్రభాతవార్తః** చెట్లతోనే మానవుని మనుగడ కొనసాగుతుందని మాజీ ఎంపీపీ అనా ్నరపు సీతమ్మ అన్నారు. గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీ మోడల్ స్కూల్, కస్తూరిభా పాఠశాల యందు ఆమె పాటు తెదేపా నాయకులు అన్నారపు శేషిరెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసు గౌడ్, ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి, తెదేపా నాయకులు మండల అద్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు, కలీలుల్లా, చెట్లు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని ప్రజలకు ఆరోగ్యకరమైన వాయువులు రావాలంటే ప్రతిఒక్కరు బాధ్యతగా చెట్లు నాటి పెంచాలన్నారు. అలాగే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అలాగే మోత్కూరు గ్రామంలో గ్రామ పాఠశాల యందు తెదేపా యువ నాయకుడు సుధాకర్‌రెడ్డి, రామనాయుడు, సుధాకర్‌రెడ్డి, వెల్పునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్నారపు శంకర్‌రెడ్డి ధర్మారెడ్డి, అంకిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, మండలంలోని పాఠశాలల్లో ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు చెట్లను నాటారు.

## వైభవంగా కామేశ్వరి శనగల బసవన్న విగ్రహల ప్రతిష్ట మహోత్సవం



**ఆస్పరి, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బినిగేరి గ్రామ కొండల శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీపంచలింగేశ్వరస్వామి ఆలయంలో రత్నగర్భ గణపతి, శ్రీకామేశ్వరీదేవి, పులివాహనం ,నందీశ్వరుడు, శనగల బసవన్న దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శ్రీనివాసనాయన ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం వేదపండితులు దత్తాత్రేయశాస్త్రి, రాజస్వామి, బాలాజీస్వామి, యం. అనంతశర్మ, తొగర్చేడు సిద్దరామయ్యస్వామి, బ్రహ్మముహూర్థాన తెల్లవారుజామున 3గంటల నుండి 4 గంటల వరకు సరియగు మేషలగ్న శుభపుష్కరాంశమున యంత్రవిగ్రహా ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ట, ప్రతిష్టాంగ హోమములు, పూర్ణాహుతి, నేత్రోన్మీలనము, బలహారణము, కలశ ఉద్వాసన దర్శనము, తీర్థప్రసాద వినియోగం మహాదాశ్వీర్వచనం, మహామంగళవారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. విగ్రహాదాతలైన రమ్యశ్వేత, కిషోర్‌కుమార్, నాగమణి సురేంద్రనాథ్, సుప్రియ, శ్రీనువాసులుశెట్టిలకు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవిప్రతాప్‌స్వామి, ధనుంజయగౌడ్, వెంకటేష్, భీమన్న, వీరేష్, సుధా, రవీంద్రా, నాగరాజు, శ్రీనువాసులు, సూరి, తిక్కయ్య, మూకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆలూరులో అమ్మ ఆసుపత్రిని ప్రారంభించినఎంఎల్‌ఏ విరుపాక్షి



**ఆలూరు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:** వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో ఆధునిక వసతులతో 24గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉండేలా అమ్మ ఆసుపత్రిని ఏర్పాటుచేయడం అభినందనీయమని ఆలూరు ఎంఎల్‌ఏ విరుపాక్షి, ఆదోని, గుంతకల్ మాజీ ఎంఎల్‌ఏలు సాయిప్రసాదరెడ్డి, వెంకటరామిరెడ్డిలు అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలో నిర్మించిన అమ్మ ఆసుపత్రిని వారు ప్రారం భించారు. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం బళ్లారి, ఆదోని, గుంతకల్‌కు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. ఆలూరులో ఆసుపత్రి ప్రారంభం కావడం శుభపరిణామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఎండి పచ్చరపల్లి రాఘవేంద్రారెడ్డి, వైకాపా మహిళా అధ్యక్షురాలు కురువశశికళ, కృష్ణమోహన్, నాయకులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, మారయ్య, జనార్దన్ నాయుడు, జెడ్‌పిటిసి ఏరూరుశేఖర్, ఆదోని మార్కెట్‌యార్డు చైర్మన్ భాస్కరరెడ్డి, టిడిపి నాయకులు ఉమ్మిసలీం, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి



**తుగ్గలి, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు పిలుపు నిచ్చారు. గురువారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు మహత్మగాంధీ జాతీయ ఉపాది హామీ పథకంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అనే నినాదంతో మొక్కలను నాటి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రకృతి వినాశనంతో మానవుడికి ఎంతో కీడు జరుగుతుందని, దానిని రక్షించుకున్నప్పుడే భవిషత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్‌నాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ జయరాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రినాయుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తకాలను చదవడం ద్వారా విజ్ఞానం అలవడుతుంది

**– ఇస్వీ ఎస్ఐ డాక్టర్ నాయక్**



**ఆదోనిలీగల్, జూన్05, ప్రభాతవార్త;** పుస్తకాలను బాగా చదవడం ద్వారా విజ్ఞానం అలవడుతుందని ఇస్వీ ఎస్ఐ డాక్టర్ నాయక్ అన్నారు. గ్రంథాలయాధికారిణి సుజాత ఆధ్వర్యంలో సా్థనిక గ్రంథాలయంలో వేసవి ఓరియంటేషన్ కార్యక్రమం ముగింపు వేడుకలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలన్నారు. విద్యార్థులు గ్రంథాల్లో లభించే పుస్తకాలను బాగా చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అలాగే సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కంపాస్ బాక్స్‌లు, సర్టిఫికెట్లను అందజేసి ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ హరికృష్ణ, నవోదయ డైరెక్టర్ హరికృష్ణ, రిటైర్డ్ హెచ్ఎం సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరిలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలి



**ఆస్పరి, జూన్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో నెలకొన్న సమస్యలను వెంటనేఏ పరిష్కారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. గురువారం జరిగిన పట్టణ మమాసభను సిపిఐ పట్టణ కార ్యదర్శి కృష్ణమూర్తి అధ్యతన నిర్వహించారు. ముందుగా పార్టీ జెండను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతు భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేస్తుందని పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. ఆస్పరి ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని 15 రోజులకు ఒకసారి త్రాగడానికి మంచినీరు వస్తున్నదని, నిరుపేదలకు సొంత ఇల్లు లేదని, వెంటనే స్థలాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక వసతులు కల్పించాలని, వైద్యులు అందుబాటులో ఉడి మెరుగైన సేవలు అంధించాలన్నారు. అనంతరం నూతన కమిటీని 11 మందితో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మడల కార్యదర్శి విరుపాక్షి, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, గోవిదు, మల్లికార్జు, రంగస్వామి, పాండు, పవన్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల్లో ఇతర ప్రాంతాల వాసులను ఆన్‌లైన్‌ను ఎక్కించకండి

**వెల్దుర్తి, జూన్5, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల్లో స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల వాసులను ఆన్‌లైన్‌లో ఎక్కించకండని గుంటుపల్లి తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు వెల్దుర్తి మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు వినతిపత్రం ద్వార విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూదేపల్లి, గుంటుపల్లి, బోగోలు గ్రామ సమీపంలోని రెవెన్యూ భూములు(ప్రభుత్వ భూముల)లో ఇతర ప్రాంతాల వారు సాగులో లేకున్నా వారి పేర్లమీద గతంలోని అధికారులు ఆన్‌లైన్ చేశారని వాటిని రీసర్వేలో తిరిగి ఆన్‌లైన్‌లో ఎక్కించకుండా స్థానికులకు నిబంధనల మేరకు అర్హులైన వారికి ఆన్‌లైన్‌లో ఎక్కించాలన్నారు. గ్రామానికి అవసరమైన వాటికి ఆ భూములను అప్పగించాలని కోరారు. ఈ విషయంపై త్వరలోనే పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును, జిల్లా కలెక్టర్‌ను గ్రామస్తులతో కలిసి విన్నవించుకుంటామన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, జూన్05, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. ఈ మేరకు గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. మొక్కలు పెరిగి పెద్దవైతే మంచి గాలి, వాతావరణం, సకాలంలో వర్షాలు కురిసి, మంచి పంటలు పండుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రుడు ఉన్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**: హరితంధ్రతో పచ్చని చెట్లు పెంపకం**

**: 21వ అంగన్‌వాడి కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం**



**ఆత్మకూరు, జూన్05, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యా వరణం దినోత్సవం సందర్బంగా గురువారం పట్టణంలోని 21వ అంగన్‌వాడి కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా అంగన్‌వాడి కార్యకర్త అన్నలదాసు వాణి ఆధ్వర్యంలో చిన్నపిల్లలతో మొక్కలు నాటి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యా వరణం పై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టానాత్మకంగా హరి తంధ్ర కార్యక్రమం చేపట్టడం హర్శించదగ్గ విషయమని కొనియడారు. చిన్నపిల్లలకు అంగన్‌వాడి కేంద్రంలో చిన్న వయసు నుంచి మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తే రాబోయే భవిష్యత్‌లో పర్యావరణంపై ముందు జాగ్రత్త ఉంటుందని వివరించారు. 21వ అంగన్‌వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అందించే విదంగా ముందుంటామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా కాలనీ ప్రజలకు చిన్న పిల్లలకు అంగన్‌వాడి ఉన్నతాదికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి ఆయా అనురాధ, కాలనీ ప్రజలు, చిన్నపిల్లలు, తదితరులు పాల్గోన్నారు.

## కెడిసిసి బ్యాంక్ మేనేజర్ బదిలి




**నందికొట్కూరు, జూన్ 5, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా సహాకార కేంద్ర బ్యాంక్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న శిరీష కర్నూలు ఓల్డ్‌టౌన్ బ్యాంక్‌కు చీప్ మేనేజర్‌గా బదిలి అయ్యారు. ఈ సంధర్బంగా గురువారం బ్రాంచ్ మేనేజర్ కె.వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బంది, సహాకార సంఘాల సీఈఓలు, డైలీ డిపాజిట్ ఏజెంట్లు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మేనేజర్‌గా శిరీష చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రత్నమ్మ, సూపర్‌వైజర్ చక్రపాణిరెడ్డి, సిబ్బంది మహేశ్వర్‌రెడ్డి, చరిత, స్పందన, సీఈవోలు ఖాజామొహిద్దీన్, మొల్ల రబ్బానీ, అశోక్‌కుమార్, చంద్రశేఖర్‌గౌడ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## రైతులు శాస్త్రీయ సలహాలు పాటించాలి



**ఆత్మకూరు, జూన్05, ప్రభాతవార్త:** రైతులు శాస్త్రీయ సలహాలు పాటించాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర్లు, కేవికే శాస్త్రవేత్తలు కృష్ణమూర్తి, ఆదినారాయణ తెలిపారు. గురువారం మండలంలోని నల్లకాల్వ, బాపణంతాపురం, పిన్నాపురం గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార ్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ సలహాలు పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని వ్యవసాయం లాబసాటిగా మార్చుకోవాలని సూచించారు. మొక్కజొన్న, కంది, వరి, మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు విత్తన శుద్ధి, తెగుళ్లు, పురుగు మందుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కలి ్పంచారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, నల్లకాల్వ సర్పంచ్ వెంకటరమణ, వెంకటాపురం సర్పంచ్ గంగాదేవి, బాపనంతాపురం సర్పంచ్ దరగయ్య, ఏఈఓ లతమ్మ, రాజశేఖర్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గోన్నారు.

## మానవాళికి పర్యావరణ ఎంతో అవసరం




**నందికొట్కూరు, జూన్ 5, ప్రభాతవార్త:** మానవాళికి పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరు మొక్కను నాటి సంరక్షించాల్సిన భాధ్యత ఎంతైన ఉందని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్.రాంబాబు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భంగా ఆస్పత్రి ఆవరణలో వైద్యులు మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి పౌరుడు తనవంతు భాధ్యతగా తమ పరిసరాలలో మొక్కను నాటితే మంచి వాతావరణాన్ని అంధించిన వారు అవుతారని, దానిని సంరక్షించినపుడు ఆఫలితం అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.రాజశేఖర్, డాక్టర్.జాకీ, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ మనుగడకు చెట్లే జీవనాధారం

**– టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున**



**దేవనకొండ, జూన్05, ప్రభాతవార్త;** మానవ మనుగడకు చెట్లే జీవనాధారమని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని టీడీపీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున, టీడీపీ నాయకులు చెన్నప్ప, రంగన్న, మద్దిలేటి, తిప్పన్న, గిడ్డయ్య, అశోక్, నరసింహుడు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడండి



**ఆత్మకూరు, జూన్05, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని మున్సిపల్ కోఆప్షన్ సభ ్యులు ఎంఏ రషీద్, కమీషనర్ రమేష్ బాబులు అన్నారు. గురు వారం పట్టణంలో హరితాంధ్ర లో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడి ప్రజలు ఆనార్యోగాలకు గురి కాకుండా కాపాడాలన్నారు. మొక్కలు నాటడం వలన ప్రజలకు అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హరిప్రసాద్, మున్సిపాలిటి సిబ ్బంది, డిఎల్‌డిఓ, ఏఓ, టిడిపి నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

## క్షత్రగాత్రులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే శిల్పా



**వెలుగోడు, జూన్ 5, ప్రభాతవార్తః** వెలుగోడు మండలలోని అబ్దులాపురం గ్రామానికి చెందిన యల్లా గౌడ్, రమేష్ ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న క్షతగాత్రులను గురువారం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పరామర్శించారు. ఇటీవల కర్నూలు, గుంటూరు జాతీయ రహదారిలో ప్రమాదానికి గురయి రేణుక అమిలియో అసుపత్రి నందుచికిత్స పొందుతున్న విషయాన్ని ఆయనకు తెలిసింది. ఈమేరకు ఆయన అక్కడికి వెళ్లి క్షతగాత్రులను పరామరి ్శంచి వారికి ధైర్యం చెప్పి తాము అండగా ఉంటామన్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఈయన వెంట వెలుగోడు మండల వైసీపీ అధ్యక్షులు, మాజీ సింగిల్ చైర్మన్లు వంగాల నాగేశ్వర్‌రెడ్డి, వంగాల వెంకటరెడ్డి, రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం



**ఆత్మకూరు, జూన్05, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ అభయాంజనేయస్వామి ఆలయ ఏడవ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపూతి పూజ నిర్వహించారు. ఆలయంలోని లక్ష్మి చెన్నకేశవస్వామి, లక్ష్మిదేవి అంజనేయస్వామి వారులకు పంచామృత అభిషేకాలు అర్చనలు విశేషమైన పూజలు జరిపించారు. కుంకుమార్చన ఆకు పూజ, రాత్రి భక్తుల చేత భజన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమాలో లక్ష్మి చెన్నకేశవ స్వామి భక్త బృందం పాల్గోన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

**కొత్తపల్లె, జూన్ 5, ప్రభాతవార్తః** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని అటవీశాఖ రేంజ్ అధికారి పట్టాబి తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. గురువారం కొలనుభారతి క్షేత్ర అవరణలో అటవీశాఖ ఆద్వర ్యంలో ప్రపంచ పర్యావరణ దినోత ్సవాన్ని నిర్వహించారు. ముందుగా క్షేత్రపరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి అనంతరం చెట్లు నాటారు. ప్లాస్టిక్‌తో భావితరాలకు వచ్చే ముప్పు చెట్ల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఆటవీశాఖ రేంజ్ అధికారి రామకోటి, అటవీ రెవిన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌పై గొడ్డలిపోటు దినోత్సవం చేయాలి

**– రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, టిడిపి నేత వైకుంఠం శివప్రసాద్**



**ఆలూరు రూరల్, జూన్ 5 , ప్రభాతవార్త:** స్వంత బాబాయి, తోడబుట్టిన చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి సిఎం చంద్రబాబును వెన్నుపోటు దారుడని ఆరోపించడం సరికాదని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. గురువారం ఆలూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ డ్రామాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తారన్నారు. జగన్ తన ఉనికికోసం కుంభకోణాల నుంచి ప్రజలను మళ్లించేందుకు వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. నిజమైన వెన్నుపోటు దారుడు ఎవరో రాష్ట్రప్రజలకు తెలుసన్నారు.జగన్ చేసిన హత్యారాజకీయాలకు నిరసగా గొడ్డలిపోటు దినోత్సవం నిర్వహించాలనా న్నరు. గతవైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇసుక దోపిడీ, మద్యం మాఫియా, లిక్కర్‌స్కాంలు చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నాడన్నారు. ఈ అవినీతి వల్లే ఐఎఎస్‌లు జైలు పాలవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం 70శాతం హామీలను నెరవేర్చిందన్నారు. ఇలాంటి నిరసనలు ఎన్నో చేసినప్పటికి ప్రజలు నమ్మేస్థితిలో లేరని వారు అన్నారు. సమావేశంలో టిడిపి మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, నాయకులు కురువ జయరాం, రామచంద్ర నాయుడు, శేషగిరి, ఉచిరప్ప, బిల్లేకల్ వెంకటేష్, కృష్ణయాదవ్, రామారావు, బెంగళూరుకిషోర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు బురద చల్లె కార్యక్రమాలు మానుకోవాలి

**: అభివృద్ధిపై చర్చకు సిద్ధం**



**క్రిష్ణగిరి, జూన్5, ప్రభాతవార్త:** వైసీపీ నాయకులు టి.డి.పి ప్రభుత్వంపై బురద చల్లె కార్యక్రమాలు మానుకోవాలి అని టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట యార్డు ఛైర్మన్ ఆలంకొండ యస్.కె నబిసాహెబ్, క్రిష్ణగిరి మండల టి.డి.పి అధ్యక్షుడు కటారుకొండ మర్రిశ్రీరాములు, ప్రధాన కార్యదర్శి మాదపురం గురుస్వామి అన్నారు.గురువారం నిర్వహించిన పాత్రికేయు ల సమావేశంలో వారు మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,వైసీపీ నాయకులు చేసిన విమర్శలపై వారు మాట్లాడారు.సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికే 80శాతం ఇచ్చామన్నారు.త్వరలోనే మిగతా పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తాడన్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ నియోజక వర్గాన్ని అభివృద్ధి దిశలో తీసుకొని వెళుచున్నాడన్నారు.సంవత్సరం కాలంలో గ్రామాల్లో అభివృద్ధికి పరుగులు పెట్టించాడన్నారు.5 సంవత్సరాల కాలంలో మీ పార్టి చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలన్నారు.మీరు ఇలాగే కొనసాగితే ఇప్పుడున్న ఎమ్మెల్యే సీట్లు కూడ రావని విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు పెడితే దానిపై కూడవిమర్శలు చేస్తున్నారు..సీమ అభివృద్ధికి జాతీయ రహదారులు,హంద్రినీవా నుంచి అధిక నీటిని వాడుకోవడానికి కాలువ వెడెల్పును చేపట్టారన్నారు.జాతీయ రహదారులను తీసుకొని వచ్చారు.అలాగే ఇండ్రస్టీయల్ అభివృద్ధికి బాటలు చేశాడు.ఓర్వకల్ ఇండస్టీయల్ దేశంలోనే పెద్ద ప్రాజెక్టు ఇన్నారు.వైసీపీ నాయకులు దోపిడిలో పోటి పడి కేసులతో జైళ్లలో ఉన్నారన్నారు.ఇప్పటికైనా వాస్తవాలపై విమర్శలు ఉండాలన్నారు.లేదంటే ప్రజలు మీకు ఎప్పుడు రాకుండా చేస్తారన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణదినోత్సవ వేడుకలు



**రుద్రవరం, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నంద్యాల డిడిపిటి అనురాగ్‌మీనా ఆదేశాల మేరకు సబ్‌డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి సూచనల మేరకు రుద్రవరం అటవీక్షేత్రాధికారి శ్రీపతి నాయుడు ఆధ్వర్యంలో గురువారం రుద్రవరం రేంజ్ సిబ్బంది ,అహోబిలం గ్రామస్తులు కలిసి రిజర్వు అటవీప్రాంతంలో అహోబిలం సెక్షన్ అహోబిలం సౌత్ బీట్ బయోక్కశిల ప్రదేశంనకు సమీపంలోని కంపార్టుమెంట్ 421 వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీపతినాయుడు మాట్లాడుతూ మొక్కలు వాటవలసిన ఆవశ్యకత, వన్యప్రాణుల ఆవశ్యకత, జీవవైవిధ్యంను గురించి పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. సబ్‌డిఆర్‌ఓ ముర్తుజావలి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఎన్.శ్రీనివాసరెడ్డి, ఎస్.మక్తర్‌బాష, టి.రామక్రిష్ణ, డాగ్‌సా ్వడ్ మాబుఖాన్, ఫారెస్ట్ బీటు ఆఫీసర్ నాగహుసేనయ్య, అహోబిలం సౌత్‌బీట్, రేంజ్ బీట్ సిబ్బంది, చీతల్‌బేస్ క్యాంప్ ప్రొటక్షన్ వాచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మనము నాటే ప్రతి మొక్క బావితరాలకు నీడనిస్తుంది

**కోవెలకుంట్ల, జూన్ 5,ప్రభాతవార్త:** మనందరము ఇప్పుడు నాటే ప్రతి మొక్క మన బావితరాల వారికి నీడనివ్వడమే కాకుండా పలాలు అందిస్తాయని ఈఓ ప్రకాశ్‌నాయుడు,యంపిడిఓ వరప్రసాదు, తహశీలుదారు ప్రవీన్‌కుమారరెడ్డిలు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస్కరించుకుని తహశీలుదారు, కార్యాలయం, పెద్ద గ్రౌండు, యంపిడిఓ కార్యాలయాలల్లో మొక్కలు నాటే కార్యక్రము బారీగా నిర్వహించారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ మొక్కల వల్ల





ఎంతో ఉపయోగాలు ఉన్నాయని మనము నాటే ప్రతి ఒక్క మన తర్వాత వారికి చెట్టుగా మారి నీడ ఇవ్వడమే కాకుండా పలాలు కూడా అందిస్తాయని చెప్పారు. చెట్లు వర్షాలను కూడా అకర్షిస్తాయని అందుకే ఎక్కవ చెట్లు ఉన్న ప్రాంతాల్లో వర్షాలు అదికముగా కురుస్తాయని చెప్పారు. దానివల్ల పంటలు పుస్కలంగా పండటమే కాకుండా భూమిలో తేమ శాతము పెరిగి తాగు నీటి సమస్య ఉండదని చెప్పారు. ఈకార్య క్రమంలో విఆర్‌ఓలు, ఈఓ కార్యాలయ సిబ్బంది యంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**పాములపాడు రూరల్, జూన్ 5, ప్రభాతవార్తః** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎం ఎన్ వి రాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్‌లు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత ్సవం సందర ్భంగా ఎంపిడిఓ కార్యాలయ అవరణలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు ఇంటికి ఒక మొక్క చొప్పున పెంచాలన్నారు. చెట్లను పెంచడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని, మానవాళికి అక్సిజన్ లభిస్తుందని భవిష్యతు తరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిఒక్కరు చెట్లను నాటాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీఓ అలివేలు మంగమ్మ, పంచాయితీ కార్యదర్శి నాగశేషులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్నిగ్రామాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో మొక్కలు నాటారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

**– ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి**
**– టీడీపీ సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి**



**గడివేముల, జూన్05, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని టీడీపీ సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమం బూజునూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు పంట చిన్నమునిశేషిరెడ్డి, ఐటీడీపీ గ్రామ ప్రతినిధి జంగిటి మల్లికార్జున, కార్యకర్తలు బంగి సుబ్బారావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**ఆళ్లగడ్డ, జూన్ 5, ప్రభాతవార్తః** మొక్కలను నాటి పర్యా వరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఆర్ అండ్ బి ఏఈ దస్తగిరి తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని కోవెలకుంట్ల, అహోబిలం రోడ్డులకు ఇరువైపుల ఆర్ అండ్ బి సెక్షన్ ఆఫీసు పరిధిలో సుమారు 200 మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తర్వుల ప్రకారం ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్‌రెడ్డి, డిఈ సుబ్బరాయుడుల అదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జమాల్ వలి, ఖాజపీర్, పుల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా వరల్డ్ ఎన్విరాన్మెంటల్ డే




**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్తః** కర్నూలు నగరంలోని ఎకాభినందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు గురువారం ఘనంగా వరల్డ్ ఎని ్వరాన్మెంటల్ డే నిర్వహించడం జరిగింది. ఈ సందర ్భంగా విద్యార్థులు ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ వల్ల వచ్చే లాభాలు, అలాగే ప్రతిఒక్కరు మొక్కలు నాటి ఎన్విరాన్మెంట్ పాడుకాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మహాలక్ష్మి విద్యార్థులు తెలిపారు. ఈసందర్భంగా మైపర్ క్యాంపస్ నందు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను విద్యార్థులకు అప్పగించడం జరిగింది. ఈకార్యక్రమం అంతా మైపర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాజ్‌కుమార్, రఘువీర్, ఇతర అధా ్యపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి పునశ్చరణ కార్యక్రమము

**– గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ**



**పగిడ్యాల, జూన్ 5,ప్రభాతవార్త:** పగిడ్యాల స్థానిక గ్రంథాయంలో గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28వతేది ప్రారంభమైన వేసవి పునశ్చరణ కార్యక్రమము గురువారం ముగిశాయి ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ వేసవి పునశ్చరణ కార్యక్రమములో భాగంగా విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బీఈడి కళాశాల లెక్చరర్ సురేష్ నాయుడు చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు. క్యారమ్ ్ సీనియర్ విభాగంలో మొదటి బహుమతి ఊహలత, రెండవ బహుమతి ఎస్.జ్యోతి, మూడవ బహుమతి యం.చరణ్, నాల్గవ బహుమతి ఎస్.జస్వంత్, సీనియర్ విభాగంలో పరుగు పందెంలో మొదటి బహుమతి బి.రోహిణి, రెండవ బహుమతి మేఘనారెడ్డి, మూడవ బహుమతి య.హర్షిణి, సీనియర్ విభాగంలో మ్యూజికల్ చైర్స్‌పోటీలలో మొదటి బహుమతి యం.చరణ్, రెండవ బహుమతి ఎస్.జ్యోతి , మూడవ బహుమతి బి.రోహిణి, జూనియర్ విభాగంలో మ్యూజికల్ చైర్స్‌పోటీలలో మొదటి బహుమతి యం.చరణ్, రెండవ బహుమతి ఎస్.జ్యోతి, మూడవ బహుమతి బి.రోహిణి, డ్రాయింగ్, చెస్, క్రికెట్, విజేతలకు బహుమతులు అందజేశారు. వేసవి పునశ్చరణ కార్యక్రమము వేడుకలు ముగిసినట్లు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ తెలిపారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం

**– ముగిసిన సమ్మర్ క్యాంపు**



**గడివేముల, జూన్05, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంప్) గురువారంతో ముగిసింది. గత ఏప్రిల్ 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు గ్రంథాలయ అధికారి వి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాలను 39 రోజులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వేసవి శిక్షణలో భాగంగా పిల్లలకు కథల పుస్తకాలు చదివించడం, చెస్, పాము ఆట, క్యారం బోర్డు, ఖోఖో మరియు కుర్చీల ఆట తదితర ఆటలను నిర్వహించడం జరిగిందన్నారు. విరామ సమయాల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. హైస్కూల్ టీచర్ మాబాషా మాట్లాడుతూ రోజూ పుస్తక పఠనం చేయడం ద్వారా ఆలోచించే శక్తి పెరగడంతో పాటు మంచి ఆలోచనలతో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి హైస్కూల్ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైఉంది - ఎంపిడిఓ సుమిత్ర



**పగిడ్యాల, జూన్ 5,ప్రభాతవార్త:** పర్యావరణాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఎంతైనా వుందనీ మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్ర అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పగిడ్యాల సచివాలయం, ఎంపిడిఓ కార్యాలయంలో ఆవరణం, స్థానిక జెడ్పీపాఠశాల,ఏపి మొడల్ స్కూల్, మొదలగు ప్రాంతాలలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీమతి సుమిత్ర, తహశీల్దార్ శివరాముడు, డిప్యూటీ తహశీల్దార్ మధు, మండల విద్యాధికారి -2,యర్రం మురళీమోహన్‌రెడ్డి, ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు, జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూధనరావు, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎపిఎం కళావతి, ఎపిఓ మద్దిలేటి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, జెడ్పీపాఠశాల,మోడల్‌స్కూల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిది



**నంద్యాల టెక్కె, 05 జూన్, ప్రభాతవార్త:** ప్రజలకు ప్రాణవాయువును అందించే చెట్లను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నంద్యాల మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్, ఎంపీడీఓ సుగుణ శ్రీ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నంద్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు పునాదులని, చెట్లను సంరక్షించడం భావితరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. వాతావరణ సమతుల్యతకు చెట్లు ఎంతో దోహదపడుతాయని ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటే కార్యక్రమాల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి మొక్కలు నాటి సంరక్షించేవిధంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శపాఠశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**– ఒక మొక్క నాటండి – భూమిని కాపాడండి:ఎంపిడిఓ భాగ్యలక్ష్మి**



**రుద్రవరం, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆదర్శ పాఠశాల, కళాశాల ఆవరణంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, ఇఓ సుబ్రమణ్యం, సుబ్బన్న, కమాల్, రంగయ్య, బాలస్వామిలు ముఖ్యఅతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఎంపిడిఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. విద్యార్థులు హరితదూతలుగా మారాలని పిలుపునిచ్చారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో పర్యావరణంపై అవగాహన కల్పించి, పర్యావరణ క్లబ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ అనేక మొక్కలను నాటుతున్నామన్నారు. రంగయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు. చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ సమస్యలపై స్పందించేలా ఉత్సాహం కలిగించారు. పాఠశాల ప్రాంగణంలో అందరు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని చాటారు. హాస్టల్‌ను పరిశీలించి అక్కడ మొక్కలు నాటారు. వంటగదిని పరిశీలించి నిర్వహణ బాగుందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం, విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, రుద్రవరం కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చిత్రేనిపల్లె, ముకుందాపురం, తిమ్మనపల్లె గ్రామాల్లో వికసిత్‌సంకల్ప అభియాన్ కార్యక్రమం



**రుద్రవరం, జూన్ 5, ప్రభాతవార్త:** మండలంలోని చిత్రేనిపల్లె, ముకుందాపురం, తిమ్మనపల్లె గ్రామాల్లో కృషివిజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఐసిఎఆర్-ఐఐఎంఆర్(భారతీయ చిరుధాన్యాల పరిశోధన కేంద్రం) నుంచి శాస్త్రవేత్త డా.శ్రీనివాస్, కెవికె యాగంటిపల్లె శాస్త్రవేత్త లక్ష్మీప్రియ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమా, తబస్సుమ్, ఆత్మ-ఎటిఎం హరిబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఫణిరాజశేఖర్, విజయరాణిలు ఆయా గ్రామాల రైతులతో పంటల యాజమాన్యం గురించి ముఖాముఖీ చర్చించారు. ముఖ్యంగా ఖరీఫ్‌సీజన్ ప్రారంభమైనందున రైతులు చేపట్టవలసిన విషయాలైన విత్తనశుద్ధి, పచ్చిరొట్టెఎరువుల వాడకం, భూసారపరీక్షా ఫలితాల అనుగుణంగా ఎరువుల యాజమాన్యం, పురుగుమందుల వాడుక, చిరుధాన్య పంటల ఉత్పత్తి గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులకు కేంద్రప్రభుత్వం అందించే పథకాల గురించి కెవికె నందు లభించే వివిధ రకాల విత్తనాలను గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో పర్యావరణ దినోత్సవం

**రుద్రవరం, జూన్ 5, ప్రభాతవార్త:**




రుద్రవరంలోని కస్తూరిబా స్కూల్ నందు గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పలుమొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మిదేవి, ఎంపిడిఓ భాగ్యలక్ష్మీ, ఎఓ సుబ్రమణ్యం, పిఆర్ ఎఇ కమాల్ సాహెబ్, టిడిపి నాయకులు ఎల్‌వి.రంగ నాయకులు శెట్టి, అల్లరిచంద్రశేఖర్‌యాదవ్, పాల్గొన్నారు.

## వృక్షయజ్ఞం సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కల పంపిణి



**ఆళ్లగడ్డ, జూన్ 5, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎంవి నగర్ శ్రీషిరిడి సాయి ఆలయ అవరణలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత ్సవం సందర ్బంగా వృక్ష యజ్ఞం సేవా సమితి ఆధ్వర ్యంలో మొక్కలను భక్తులకు పంపిణి చేశారు. ఈసందర ్బంగా వృక్షయజ్ఞం సేవా సమితి వ్యవస్థాపకురాలు లావణ్య మాట్లాడుతూ పర్యావరణ పరిక్షణ కోసం తమ సంస్థ ద్వారా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మొక్కల పంపిణితో పాటు పలు గ్రామాల్లో మొక్కలు నాటడం జరిగిందన్నారు. రోజు రోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం నివారణకు ప్రతిఒక్కరు చెట్లను విరివిగా నాటాలని తెలిపారు. అలాగే మొక్కలు కావాల్సిన వారు నంద్యాల రోడ్డులో ఉన్న తమ నర్సరీ స ంప్రదించాలని మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చేవారికి ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీసాయిబాబా సంస్థాన్ సభ్యురాలు కాటసాని లావణ్య, కేతేపల్లి స్వప్నకుమారి, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

**సర్టిఫికెట్లు పోయినవి**

సోంపల్లె రమాదేవి అనే నేను 30-05-2025 తేదీ నాడు నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామం నుంచి ఆత్మకూరు బైక్ పై బస్టాండ్ వద్దకు వస్తుండగా మార్గం మధ్యలో పదవ తరగతి సర్టిఫికెట్లు పోయినవి. ఈ విషయంపై స్థానిక ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాను ఎవరికైనా సర్టిఫికెట్లు దొరికితే ఈ కింది అడ్రస్సు సంప్రదించ గలరని మనవి.

**రోల్ నెంబర్ :-1020153278**
**బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మార్చి 2010**

సంప్రదించవలసిన అడ్రస్ :
**సోంపల్లి రమాదేవి / భూశిరెడ్డి**
ఆత్మకూరు మండలం
ఇందిరేశ్వరం గ్రామం నంద్యాల జిల్లా
సెల్ నెంబర్ :- 9100354575

# మత్తు పదార్థాలను అరికట్టాలి.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**: ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలి ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు, జూన్ 05, ప్రభాతవార్త :** జిల్లాలో మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు,రవాణా, నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకంపై సమావేశంలో చర్చించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గంజాయి సాగు రవాణాను నియంత్రించడం తోపాటు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఎక్సైజ్, హెల్త్, మున్సిపల్ కమిషనర్ లు వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఈ అంశాన్ని కూడా అజెండాగా చేర్చుకుని అవగాహన పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల్లో డ్రగ్స్ వినియోగించినా, గంజాయి సాగు చేసినట్లు తేలితే, సంబంధిత విఆర్ఓ తో పాటు సర్పంచ్ తదితర గ్రామ స్థాయి అధికారుల పై కూడా కేసులు పెట్టే అవకాశం ఉందని, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.. డ్రగ్స్ నిర్మూలనపై ముద్రించిన పోస్టర్లను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేయించాలని ఆర్డీవో లను ఆదేశించారు. జనరల్ హాస్పిటల్ లోని ఉన్న డి అడిక్షన్ సెంటర్ కు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన ఫైల్ రన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అధికారులను ఆదేశించారు.. అన్ని పాఠశాలలు, కళాశాలలలో, యూనివర్సిటీల్లో వాల్ రైటింగ్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో నిర్దేశించిన ఒక రోజు ప్రతిజ్ఞ కూడా చేయించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పంట సీజన్ మొదలైనందున గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 కేసులను గుర్తించామని, ఈ సంఖ్య తక్కువైనప్పటికీ అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు.. విద్యా సంస్థల్లో హోర్డింగుల ఏర్పాటు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జి జి హెచ్ లో ఉన్న డి అడిక్షన్ సెంటర్ యాక్టివ్‌గా పని చేయాలని సూచించారు.. మత్తు పదార్థాలను వినియోగించిన వారిని పరీక్ష చేసేందుకు టెస్టింగ్ కిట్స్ ఏర్పాటు చేయా లని ఎస్పీ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్వో శాంతి కళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి మొక్కలు నాటాలి

**ప్యాపిలి జూన్5 ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి మొక్కలు నాటాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం ప్రభాతవార్తతో కోట్ల మాట్లాడుతూ రైతులకు అవసరమైన వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తామని పేర్కొన్నారు. తొమ్మిది గ్రామాలలో ప్రభుత్వం అనుమతితో సెల్ టవర్ వేయడానికి అనుమతి ఇచ్చినట్లు వివరించారు. ప్యాపిలి మండలంలోని ఊటకొండ, కౌలు పల్లె, మాన్ దొడ్డి, గార్లదిన్నె, పెద్దపాయ, బేతంచెర్ల మండలంలోని నాగమల్లకుంట, వీరాయపల్లె, రేపల్లె గ్రామాలలో, డోన్ మండలంలో గోసానిపల్లె, కన్నపకుంట, ఇందిరాంపల్లె గ్రామాలలో సెల్ టవర్లు వేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వివరించారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం నందు జరుగుతున్న మహిళా కుట్టు ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించి ట్రైనింగ్ పొందుతున్న మహిళలు పొందుతున్న శిక్షణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ, ప్యాపిలి మండల ప్రత్యేక అధికారి, డివిజినల్ అభివృద్ధి అధికారి, తహసీల్దార్, మండల అధికారులు, టీడీపీ నాయకులు ఖాజాపీరా, తొప్పెల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**- వెలమకూరులో ఘటన**



**దేవనకొండ, జూన్05, ప్రభాతవార్త;** మండలంలోని వెలమకూరు గ్రామానికి చెందిన బోయ హరిబాబు(36) అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. మృతుడి భార్య బోయ లక్ష్మి పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బోయ హరిబాబు గత కొన్నేళ్ల నుంచి ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్నాడని, గ్రామంలో కొంత పొలాన్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడన్నారు. పంటలు సరిగా రాక సుమారు రూ.10 లక్షలు దాకా అప్పులు మిగిలాయన్నారు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది గ్రామశివారులోని జమ్మి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి భార్య బోయ లక్ష్మి మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవనకొండ పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య బోయ లక్ష్మితో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

# మార్కెట్‌యార్డు నందు వనమహోత్సవం



**కర్నూలు అర్బన్, జూన్ 5, ప్రభాతవార్తః**
కర్నూలు వ్యవసాయమార్కెట్ యార్డు నందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని పర్యావణాన్ని కాపాడుటలో ప్రతిఒక్కరు తోడ్పాటు అందించాలని సెక్రెటరీ ఆర్ జయలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు కృషిచేస్తే వర్షాలు సకాలంలోపడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అసిస్టెంట్‌సెక్రెటరీ వెంకటేశ్వర్లు, యూడిసి కిషన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు, రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..!

**: 3,400 మొక్కలు పంపిణీ**



**పెద్దకడబూరు జూన్ 5 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఎంపీడీవో ప్రభావతి ఎస్సై నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీపీ శశిరేఖ లు అన్నారు గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పెద్దకడబూరు అలాగే హనుమాపురం బసలదొడ్డి హెచ్ మురవని చిన్నకడుబూరు జాలవాడి తదితర గ్రామాల్లో పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయం ముందు మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల వల్ల అనేక లాభాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమ నివసించే పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాలని కోరారు ప్రభుత్వ ఆఫీసుల ముందు నాటిన మొక్కలను రక్షించుకోవాల్సిన బాధ్యత అయ్యా ఆఫీసుల్లో పని చేస్తున్న సిబ్బందిపై ఉందన్నారు మండలంలో 20 పంచాయతీల్లో దాదాపు 3 400 మొక్కలను పంపిణీ చేసినట్లు అధికారులు విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో యుఓ ఆర్ డి జయరాముడు మండల వైద్యాధికారిని ఉమామహేశ్వరి ఏపీవో చంద్రశేఖర్ ఏపిఎం శ్రీనివాసులు ఖాదర్ బాషా ఆయా గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు సచివాలయం ఎన్ఆర్ఈజీఎస్ వెలుగు సిబ్బంది త

# పర్యావరణాన్ని కాపాడదాం..

**ప్లాస్టిక్ వాడకాన్ని, తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**: జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ**



**కర్నూలు, జూన్ 5,ప్రభాతవార్త :**
ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపు ఇచ్చారు. గురువారం ఉదయం సునయన ఆడిటోరియంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు..అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందువల్ల ప్లాస్టిక్ ని తమ జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, 1/5 వంతు ప్లాస్టిక్ వస్తువులను దాదాపు 9.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని తెలిపారు. దీనిని నివారించే చర్యలు మనం కూడా చేపట్టాలని కోరారు.ఇప్పటికైనా మనం మేల్కొనవలసిన అవసరం ఉందన్నారు.. కావున మనం ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగించే వస్తువులను వాడాలని సూచించారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేలా మనందరం చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కృషి చేద్దామని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... పర్యావరణం కు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజలు తమ ఇంటిలోని వ్యర్థాలను ఇంటి బయట కాలువల్లో వేస్తున్నారని, ఇందువల్ల నీటి ప్రవాహం ఆగిపోయి దోమలు పెరిగి, ప్రజల అనారోగ్యానికి



కారణమవుతోందని తెలిపారు.. కావున ప్రజలు కాలుష్య నివారణకు తగిన సహకారం అందించాలని కోరారు..తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలని కోరారు. ప్రమాదకరమైన వ్యర్థాలను విడిగా అందజేయాలని కోరారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఈ శంకర్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులు నుండి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టామని తెలియజేశారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,ఎస్ ఈ పి సి బి శంకర్ నాయక్ ,పి సి బి ఈ ఈ శంకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు,డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ , విద్యార్థులు , స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఎన్ సి సి సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు.. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషిచేయాలని జేసీ ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు.



# కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోపే.. అభివృద్ధిపనులు

**- లిక్కర్,ఇసుక దందా లాంటి ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు మీ ప్రభుత్వంలోనే జరిగాయన్నది నిజం కాదా..? : జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు**

**వెల్దుర్తి, జూన్5, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోపే వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహకారంతో అభివృద్ధి పనులు చేశామని జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,మండల తెదేపా నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ నిన్నటి దినం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే పత్తికొండ పట్టణంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడం విడ్డూరమన్నారు.గత 5 ఏళ్ల వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి చేశారని మీరు చెబుతున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే గ్రామ గ్రామాన సిసి రోడ్లు,అభివృద్ధిపనులు చేశామన్నారు.మీ సొంత గ్రామాలలో సైతం మేము అభివృద్ధిపనులు చేస్తున్నామన్నారు.తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారాలోకేష్‌బాబును విమర్శించే స్థాయి మీది కాదన్నారు.కోట్ల కుటుంబం అండదండలతో ఎదిగి పార్టీ మారింది మీరు కాదా అన్నారు.లిక్కర్, ఇసుక దందా లాంటి ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు మీ ప్రభుత్వంలోనే జరిగాయన్నది నిజం కాదా..? అని ప్రశ్నించారు.నాడు అక్రమ కేసులు బనాయించి తెదేపా నాయకులను,కార్యకర్తలను ఇబ్బందులు గురి చేసింది మీరు కాదా అన్నారు.ఇదే నెలలో తల్లికి వందనం,రైతుభరోసా పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పత్తికొండ మార్కెట్ యార్డ్ కమిటీ వైఎస్ ఛైర్మెన్‌గా పుల్లగుమ్మి మురసాని నాగేశ్వరరెడ్డిని నియమించినట్లు సభాముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,నాయకులు దేశాయి మహింద్రారెడ్డి,పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి,నర్సాపురం రాజేశ్వరరెడ్డి,రామళ్లకోట రామక్రిష్ణఆచారి, రాముడు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,చౌదరి,మనోహార్,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**- బాక్సింగ్ క్రీడాకారుడును సన్మానం..**

వెల్దుర్తి పట్టణానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు వై.మహేష్ జాతీయస్థాయి పోటీలలో రాణించి గోల్డ్ మెడల్ సాధించిన తరుణంలో తెదేపా కార్యాలయంలో గురువారం జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,బోగోలు సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్,మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,మండల తెదేపా నాయకులతో కలిసి శాలువ,పూలమాలతో సన్మానించారు.మరిన్ని పథకాలు సాధించి బాక్సింగ్‌లో రాణించాలని వెల్దుర్తి మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధంజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డా.పి. శాంతి కళ

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 5 ప్రభాతవార్త :** ఈరోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతి కల అవగాహన సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన "వాతావరణ మార్పు మరియు మానవ ఆరోగ్యం అను జాతీయ కార్యక్రమం" క్రింద "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" జరుపుకొంటున్నామని అందులోభాగంగా ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయించండి "అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించడానికి తమవంతుగా సహకరించాలని మరియు విరివిగా మొక్కలు నాటాలని వారు తెలియచేసారు. ఈ విషయాలపై ప్రజలకు మరియు పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వైద్యాదికారులకు మరియు సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు



మరియు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించడం పై ప్రతిజ్ఞ చేయించారు. అసంక్రమిత వ్యాధుల కార్యనిర్వహణ అధికారి డాక్టర్ మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లడమే కాకుండా మానవాళికి కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నదని , కావున ప్లాస్టిక్ కు బదులు కాటన్ లేదా పేపర్ బ్యాగులు ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీమతి అరుణ , డాక్టర్ ఉమా , డెమో శ్రీనివాసులు శెట్టి , హేమసుందరం , విజయరాజు, డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి , ఆరోగ్య విద్యా బోదకురాలు పద్మావతి , డిస్ట్రిక్ట్ ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్ , ఫైనాన్సు కన్సల్టెంట్ అరుణ , కన్సల్టెంట్ మల్లికార్జున, ప్రోజెక్ట్సనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవం



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 5 ప్రభాతవార్త :**
ఈరోజు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్ర ప్రదేశ్ కార్యక్రమం చేపట్టి పచ్చదనం పెంచే దిశగా నేడు జిల్లా ఎక్సయిజ్ కార్యాలయాల ప్రాంగణంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ మరియు ఎక్సైజ్ మేడం గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ హనుమంతరావు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి సీఐ లు చంద్రహాస్, జయరాం నాయుడు, కృష్ణ, సుబాసిని,రాజేంద్రప్రసాద్ ఎస్సై లు రెహానా,నవీన్ బాబు, ఇంద్రాకిరణ్ తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారుఅనంతరం నవోదయం కార్యక్రమం లో భాగంగా నగరం లోని బంగారు పేటలో నాటుసారా స్థావారాలపై దాడులు నిర్వహించిసుమారు 650 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేయడమైనది

# మొక్కలు నాటిన కౌన్సిలర్ లలితమ్మ



**ఆదోని జూన్ 5 ప్రభాతవార్త :**
జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా భారత ప్రధాన నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి స్ఫూర్తితో ఆదోని మున్సిపాలిటీ అమరావతి నగర్ కాలనీలో మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ మన దేశంలో వాయు కాలుష్యము, శబ్దం కాలుష్యము పెరిగిపోవడం వలన ప్రజలకు వివిధ రకాల వ్యాధులు పెరిగిపోతున్నాయని,ప్రజల ఆయుఃప్రమాణం కూడా తగ్గిపోతుందని, భావితరాల వారికి చిన్న వయసులోనే రోగాలు రాకుండా ఉండాలంటే ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటి వాటిని శ్రద్ధగా సంరక్షణ చేస్తే రాబోయే రోజుల్లో వాయు కాలుష్యాన్ని నిర్మూలన చేసి భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన, గాలి,నీరు అందించగలిగితే మన పిల్లలు, పెద్దలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని కాబట్టి మా వార్డులోని ప్రజలందరూ కూడా ఇంటి ముందు ఖాళీ స్థలాలలో సాధ్యమైనంత ఎక్కువగా చెట్లునాటి వాటిని పెంచాలని వేడుకుంటున్నానని లలితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం,ఈరన్న, సచివాలయం సెక్రటరీలు, హరినాథ్ బాబు, శ్రీనివాస్, వెంకటేష్ తో పాటుగా బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- ఆర్‌పీఎఫ్ ఎస్ఐ బి.మల్లేశ్వరయ్య**




**ఆదోనిలీగల్, జూన్05, ప్రభాతవార్త;**
పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్‌పీఎఫ్ ఎస్ఐ బి.మల్లేశ్వరయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఆదోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రయాణికులకు మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలన్నారు. మన చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన వాతావరణం మానవ మనుగడకే ప్రాణాపాయమన్నారు. రాబోయే తరాలకు బంగారు భవిష్యత్ కోసం పచ్చని మొక్కలు నాటి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రతిఒక్కరికి అందించి ప్రతిఒక్క మనిషి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సంజయ్, సిబ్బంది పాల్గొన్నారు.